CELEBRATING 11TH YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 94 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : బాపట్ల | బుధవారం 10 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :94 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : BAPATLA | WED 10 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# రిజిస్ట్రేషన్ కాగానే ఆటో మ్యుటేషన్...

## రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రిజిస్ట్రేషన్ కాగానే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి కావాలన్న చంద్రబాబు
- ఏడాదిలోగా రెవెన్యూ శాఖలో సంపూర్ణ ప్రక్షాళన చేపట్టాలని ఆదేశం
- వివాదాస్పద భూముల పరిష్కార అధికారాన్ని ఆర్డీవోలకు బదలాయింపు



హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. భూముల రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే, ఎలాంటి జాప్యం లేకుండా రియల్‌టైమ్‌లో ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ పూర్తయ్యేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల కోసం భూ యజమానులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే దుస్థితికి చరమగీతం పాడాలని స్పష్టం చేశారు. రాబోయే ఏడాది కాలంలో రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని, ఈ ప్రక్రియపై ప్రతినెలా తానే స్వయంగా సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు.మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలపై అధికారులు సీఎంకు వివరించారు.

**ఆర్డీవోలకు కీలక అధికారాలు**

పరిపాలనలో సౌలభ్యం, వేగవంతమైన పరిష్కారం కోసం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వివాదాస్పద భూముల జాబితా (డిస్ప్యూటెడ్ ల్యాండ్స్) నుంచి భూములను తొలగించే అధికారాన్ని

వివరాలు 2లో..



## మన అభివృద్ధి మనమే నిర్దేశించుకోవాలి..

### బయటి శక్తుల ఒత్తిడికి లొంగొద్దు: గౌతమ్ అదానీ

- భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే ఎంచుకోవాలన్న అదానీ
- బయటి శక్తుల ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని పిలుపు
- ఆర్థిక, వనరుల సార్వభౌమత్వమే రెండో స్వాతంత్ర్య సంగ్రామమని వెల్లడి
- పశ్చిమ దేశాల 'కథన వలసవాదం'పై అదానీ విమర్శలు
- ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఎక్సలెన్స్ సెంటర్ ప్రకటన

వివరాలు 2లో..

## విచారణకు డుమ్మా కొట్టి గోల్ఫ్ ఆడుతున్నారా?

### సునీల్ కుమార్‌పై రఘురామ ఫైర్



- విచారణకు అనారోగ్యం సాకు చెప్పారంటూ రఘురామ వ్యాఖ్యలు
- గోల్ఫ్ ఆడుకుంటూ సంతోషంగా ఉన్నారని ఆరోపణ
- ఈ నెల 15న తప్పనిసరిగా విచారణకు రావాలని డిమాండ్
- తన కేసును సుప్రీంకోర్టు కొట్టివేయలేదని స్పష్టీకరణ
- మరో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బెయిల్ కోసం ప్రయత్నాలు
- బెయిల్ వస్తుందని తాను అనుకోవడం లేదన్న రఘురామ

హైదరాబాద్ పెన్ పవర్:తన కస్టోడియల్ టార్చర్ కేసులో విచారణ ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ తీరుపై ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు హాజరుకా కుండా తప్పించుకునేం దుకు బంధువుల అనారోగ్యం అనే సాకు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆయన గోల్ఫ్ ఆడుకుంటూ సంతోషంగా గడుపుతు న్నారని సంచలన ఆరోపణలు చేశారు. కిడ్నీకి లేజర్ చికిత్స అనంతరం కోలుకుంటున్న రఘురామ, నేడు మీడియా సమావే శంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.విచారణకు హాజరు కావాలని నోటీసులు అందుకున్న సునీల్ కుమార్, తన బంధువులను చూసుకునేందుకు వెళ్లాల్సి

వివరాలు 2లో..



## సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

- పౌరసత్వం పొందకముందే ఓటర్ జాబితాలో సోనియా పేరు
- తప్పుడు పత్రాలతో ఓటుహక్కు పొందారని ఆరోపణ
- వివరణ ఇవ్వాలంటూ సోనియాకు ఢిల్లీ కోర్టు ఆదేశం

హైదరాబాద్ పెన్ పవర్:భారత పౌరసత్వం రాకముందే కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీ ఓటు హక్కు పొందారన్న వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోనియా గాంధీకి ఢిల్లీలోని

వివరాలు 2లో..

## నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే

- నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- మోదీ ఓ అభినవ బ్రిటీషర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు
- స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పూర్వీకుల పాత్రేమిటని ప్రశ్న
- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మోదీ మాటలున్నాయని ఎద్దేవా



వివరాలు 2లో..

## ఇండిగోను తక్షణమే జాతీయం చేయండి

- విమానాల రద్దు, ఆలస్యంపై ఇండిగోకు కేంద్రం షాక్
- ఫ్లైట్ స్లాట్లలో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- ఇండిగో యాజమాన్యం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందన్న నారాయణ



హైదరాబాద్ పెన్ పవర్:ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా వందలాది విమానాలను రద్దు చేయ డం, ఆలస్యంగా నడపడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో డైరెక్టరేట్

వివరాలు 2లో..



## భారత బియ్యంపై ట్రంప్ సుంకాల వార్నింగ్..

### భారం అమెరికన్లకే అంటున్న ఎగుమతిదారులు!

- ఇప్పటికే దిగుమతి బియ్యంపై 40 శాతం సుంకం విధిస్తున్న అమెరికా
- అయినా తగ్గని బియ్యం ఎగుమతులు
- పెరిగిన సుంకాలను వినియోగదారులపై వేస్తున్న అక్కడి రిటైలర్లు

వివరాలు 2లో..

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

### నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు



- ఇండిగో వైఫల్యాలపై కేంద్రం కఠిన వైఖరి
- ప్రణాళికా లోపాలను ఉపేక్షించేది లేదన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్
- రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- మంత్రి ప్రకటన తర్వాత సభ నుంచి విపక్షాల వాకౌట్

హైదరాబాద్ పెన్ పవర్:దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటు న్నాయని, అయితే ప్రణాళికా

వివరాలు 2లో..

## ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- ఈసీని బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్న రాహుల్
- ఓట్ల చోరీపై ఆధారాలు ఇచ్చినా ఈసీ స్పందించలేదని ఆరోపణ
- ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ
- దేశంలోని వ్యవస్థలను ఆర్ఎస్ఎస్ కబ్జా చేస్తోందని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:ఎన్నికల కమిషన్ (ఈసీ)ను అడ్డం పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ఈసీ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని, పక్షపాతంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) తప్పు చేసినా శిక్ష పడకుండా

వివరాలు 2లో..

## అనిల్ అంబానీ కుమారుడిపై సీబీఐ కేసు

- అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్‌పై సీబీఐ కేసు
- రూ.228 కోట్ల బ్యాంకింగ్ మోసానికి సంబంధించిన వ్యవహారం
- యూనియన్ బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో జై అన్మోల్ అంబానీ



హైదరాబాద్ పెన్ పవర్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అం బానీ కుమారుడు జై అన్మోల్ అనిల్ అంబానీపై సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు సంబంధించిన బ్యాంకింగ్ మోసం కేసులో ఆయనపై ఈ చర్యలు తీసుకున్నారు. అనిల్ అంబానీ కుమారుడిపై క్రిమినల్ కేసు నమోదు కావడం ఇదే మొదటిసారి. యూనియన్ బ్యాంక్

వివరాలు 2లో..

## ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు

- ఏపీకి 8 మంది కొత్త ఐఏఎస్ అధికారుల కేటాయింపు
- కొత్త జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు అధికారులు
- ఏపీకి చెందిన ఇద్దరు అధికారులకు ఇతర క్యాడర్ల కేటాయింపు

హైదరాబాద్ పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 బ్యాచ్‌కు చెందిన 8 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ




వివరాలు 2లో..



## తెలంగాణను మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో పెట్టే కుట్ర జరుగుతోంది

- కేసీఆర్ సాధించిన తెలంగాణ దోపిడీ దొంగల పాలైందన్న వేముల
- రాష్ట్రంలో రాక్షసుల, రాబందుల పాలన కొనసాగుతోందని మండిపాటు
- వేల కోట్ల విలువైన భూములు అమ్మడమే సీఎం పని అని ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన డిసెంబర్ 9 ప్రకటన తెలంగాణ ఉద్యమాన్ని చారిత్రక మలుపు తిప్పిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## ప్రజాధనం ఎక్కడ ఖర్చవుతోంది? పారదర్శకత కోసం దాఖలైన కీలక పిల్

దేశ ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వ వ్యవస్థలో ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చవుతోంది? ఏ పథకాలకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు? ఆ నిధులు వాస్తవంగా ఎలా వినియోగిస్తున్నారు? ు ఇవన్నీ తెలుసుకోవడం ప్రజల హక్కు. కానీ ఇప్పటికీ ఈ పూర్తిస్థాయి సమాచారానికి సాధారణ పౌరుడు సమాచార హక్కు చట్టం (%=ు×%) ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ప్రజాస్వామ్యంలో ప్రజాధనం వినియోగం స్వయంగా, స్పష్టంగా, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాల్సిన నిబంధనను ప్రభుత్వం ఇప్పటికీ పరిపూర్ణంగా అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఖర్చులపై సంపూర్ణ పారదర్శకతను తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఒక కీలక పిల్ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

**పారదర్శకతే ప్రజాస్వామ్యానికి పునాది**

పథకానికి ఎంత కేటాయించింది? ఆ పథకం కోసం విడుదల చేసిన నిధులు వాస్తవంగా ఎలా వినియోగించబడ్డాయి? ఖర్చుల వివరాలు, టెండర్లు, బిల్లులు, పేమెంట్లు ు ఇవన్నీ ప్రజలకు అందుబాటులో ఉంటే అవినీతి, దుర్వినియోగం, అక్రమ లావాదేవీలు గణనీయంగా తగ్గిపోతాయనేది అనుభవం చెబుతోంది.

అయితే ఈ వివరాలు ప్రజాస్వామ్య దేశంలో పౌరుడు అడిగినప్పుడే ఇవ్వడం కాదుబీ ప్రజలకు ముందుగానే స్వచ్ఛందంగా ఉంచాల్సింది. డిజిటల్ ఇండియా యుగంలో ప్రభుత్వ ఖర్చులన్నీ ఆన్‌లైన్‌లో ఉంచడం అసాధ్యం కాదు ు నిబద్ధత ఉండాలి.

**సుప్రీంకోర్టులో దాఖలైన పిల్**

ఈ నేపథ్యంలో, 14%-10-%2025 న భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద హైదరాబాద్ కు చెందిన అందే రఘు ప్రజాప్రయోజనల వ్యాజ్యం క్రింద (పిల్) సుప్రీం కోర్టులో దాఖలు చేశారు.

**ఈ పిల్ ప్రధానంగా కోరిందేమిటంటే**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ప్రతి రూపాయి నిధి వివరాలు
పథకాల వారీగా నిధుల కేటాయింపు

**ఖర్చుల పూర్తి లెక్కలు**

బిల్లులు, ఆర్డర్లు, టెండర్లు, అమలు పురోగతి
గ్రాంట్లు, సబ్సిడీలు, పెండింగ్ బకాయిలు

ఇవన్నీ ప్రజలు ఆర్ టి ఐ దాఖలు చేయకుండా స్వతహాగా ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉంచాలి అనే కోర్ డిమాండ్.ఇది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఒక అంశానికి సంబంధించిన పిల్ కావడంతో త్వరలో విచారణకు రానుంది. ఈ కేసు తీర్పు దేశవ్యాప్తంగా పారదర్శకతను కొత్త దిశగా మలిచే అవకాశం ఉంది.

**ప్రజలకు ప్రత్యక్ష లాభం**

ఈ విధానం అమలులోకి వస్తేప్రభుత్వ-ప్రజల మధ్య నమ్మకం పెరుగుతుంది అవినీతి అవకాశాలు తగ్గుతాయి పథకాల నిజమైన ప్రభావాన్ని పౌరులు అంచనా వేయగలరు నిధుల దుర్వినియోగం వెలుగులోకి వస్తుందినిజమైన సమాచారంతో ప్రజల పాలనా భాగస్వామ్యం పెరుగుతుంది అంటే, ఇది కేవలం ఒక న్యాయపోరాటం మాత్రమే కాదు ు ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఒక దీర్ఘకాలిక మార్పు. దేశం ఎదగాలంటే పారదర్శక పాలన తప్పనిసరి భారతదేశం ఒక డిజిటల్ శక్తిగా ఎదుగుతున్న ఈ సమయంలో, ప్రజాధనం ఖర్చుపై పూర్తి పారదర్శకత కల్పించడం ఏ ప్రభుత్వం తప్పించుకోలేని బాధ్యత. ప్రజల డబ్బు ప్రజలకే చూపించాలి. పారదర్శకతే మంచి పాలనకు మొదటి అంచె.సుప్రీం కోర్టులో దాఖలైన ఈ పిల్ ప్రజాధనం వినియోగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందా? లేదా.. అన్నది ఇప్పుడు!దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# రిజిస్ట్రేషన్ కాగానే ఆటో మ్యుటేషన్...

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఉన్న జాయింట్ కలెక్టర్ స్థాయి నుంచి ఆర్డీవోలకు బదలాయించాలని నిర్దేశించారు. అదేవిధంగా, '22ఏ' జాబితాలో ఉన్న భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. చుక్కల భూములు, 1999 వరకు ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు, 1954 కంటే ముందు సేల్ డీడ్స్ ఉన్న బంజరు భూములను ఈ జాబితా నుంచి తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.మున్సిపల్ పరిధిలోని 250 చదరపు గజాలలోపు అసైన్డ్ భూములను 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయాలని, ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూములను సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం క్రమబద్ధీకరించాలని చెప్పారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు వెంటనే కుల ధృవీకరణ పత్రాలు అందేలా, ఆర్టీజీఎస్ డేటా ఆధారంగా ఆదాయ ధృవపత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మన అభివృద్ధి మనమే నిర్దేశించుకోవాలి..

భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్దేశించుకోవాలని, బయటి శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఆర్థిక, వనరుల సార్వభౌమత్వం కోసం చేసే పోరాటాన్ని ఆయన 'రెండో స్వాతంత్ర్య సంగ్రామం'గా అభివర్ణించారు. ఇవాళ ఐఐటీ (ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్) ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.21వ శతాబ్దంలో ఒక దేశ సార్వభౌమత్వం దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుందని అదానీ స్పష్టం చేశారు. "మన కాళ్ల కింద ఉన్న వనరులను, మన ఎదుగుదలకు ఇంధనమైన శక్తిని మనం నియంత్రించాలి" అని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రకంగా కర్బన ఉద్గారాలకు కారణమైన దేశాలే ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యతలను నిర్దేశించే ప్రయత్నం చేస్తున్నాయని, దీన్నే 'కథన వలసవాదం' అని ఆయన విమర్శించారు. మన అభివృద్ధి ప్రయాణాన్ని మనం నియంత్రించకపోతే, మన ఆకాంక్షలను అణచివేస్తారని హెచ్చరించారు.ప్రపంచ గణాంకాలను ఉటంకిస్తూ, భారత్ నిర్దేశిత గడువు కంటే ముందే 50 శాతం శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించిందని, అయినా తలసరి ఉద్గారాల్లో ప్రపంచంలోనే అత్యంత తక్కువ స్థాయిలో ఉందని గుర్తుచేశారు. తలసరి కొలమానాలు, చారిత్రక బాధ్యతలను పరిగణనలోకి తీసుకోకుండా భారత్ పనితీరును తక్కువ చేసే ప్రయత్నాలు పక్షపాతంతో కూడిన అంతర్జాతీయ ఈఎస్‌జీ ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిబింబిస్తాయని అన్నారు.

మైనింగ్‌ను పాత ఆర్థిక వ్యవస్థ అని కొందరు అనొచ్చని, కానీ అది లేకుండా కొత్త ఆర్థిక వ్యవస్థ లేదని అదానీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను ప్రకటించారు. ఏటా 50 మందికి ప్రీ-ప్లేస్‌మెంట్ అవకాశాలతో కూడిన పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, టెక్స్‌మిన్‌తో కలిసి మెటావర్స్ ల్యాబ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సౌకర్యాలతో 'అదానీ 3ఎస్ మైనింగ్ ఎక్సలెన్స్ సెంటర్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భయపడకుండా కలలు కనాలని, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

# నెహ్రూ అసలైన విశ్వాస పాత్రుడైతే... సిసలైన విశ్వాస ఘాతకుడు మోదీనే

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు.

స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు.

వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

# భారత బియ్యంపై ట్రంప్ సుంకాల వార్నింగ్..

భారత్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. అయితే, ఈ హెచ్చరికల వల్ల భారత బియ్యం ఎగుమతులపై, ముఖ్యంగా బాస్మతిపై పెద్దగా ప్రభావం ఉండదని, అంతిమంగా ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుందని భారత బియ్యం ఎగుమతిదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ట్రంప్ తన ప్రకటనలో భారత్‌తో పాటు వియత్నాం, థాయ్‌లాండ్ పేర్లను కూడా ప్రస్తావించారని, ఆ దేశాలు కేవలం నాన్-బాస్మతి బియ్యాన్ని మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తాయని ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అజయ్ భల్లోటియా గుర్తుచేశారు. దీనివల్ల ట్రంప్ ప్రధానంగా నాన్-బాస్మతి బియ్యం గురించే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని ఆయన విశ్లేషించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ నుంచి సుమారు 2.74 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి కాగా, నాన్-బాస్మతి బియ్యం ఎగుమతులు కేవలం 61 వేల టన్నులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే భారత బియ్యంపై అమెరికాలో 40 శాతం వరకు సుంకం ఉందని, అయినా ఎగుమతులు తగ్గలేదని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ (%×=జుఖీ%) తెలిపింది. పెరిగిన సుంకాల భారాన్ని ఎగుమతిదారులు కాకుండా అక్కడి రిటైలర్లు వినియోగదారులకు బదిలీ చేస్తున్నారని పేర్కొంది. భారత బాస్మతి బియ్యానికి ఉండే ప్రత్యేకమైన సువాసన, రుచి, పొడవు వంటి లక్షణాలు అమెరికాలో పండే బియ్యానికి ఉండవని, దానికి ప్రత్యామ్నాయం లేదని ఫెడరేషన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా బిర్యానీ వంటి వంటకాలకు బాస్మతి తప్పనిసరి అని, అందుకే ధర పెరిగినా డిమాండ్ తగ్గదని వివరించింది.భారత బియ్యం ఎగుమతి పరిశ్రమ కేవలం అమెరికాపైనే ఆధారపడలేదని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు విస్తరించి ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం, ఎగుమతిదారులు కలిసి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, కాబట్టి ట్రంప్ నిర్ణయం వల్ల భారత పరిశ్రమకు పెద్దగా నష్టం వాటిల్లకపోవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

# విచారణకు డుమ్మా కొట్టి గోల్ఫ్ ఆడుతున్నారా?

- మొదటి పేజి తరువాయి

ఉందని చెప్పి గడువు కోరారని రఘురామ తెలిపారు. అయితే, తనకు అందిన సమాచారం ప్రకారం ఆయన ఆఫీసర్స్ గోల్ఫ్ కోర్సులో గోల్ఫ్ ఆడుతున్నారని ఆరోపించారు. "ఒకవేళ తప్పు చేయకపోతే విచారణను ఎదుర్కోవడానికి భయపడటం ఎందుకు? సాకులు చెబుతూ ఎందుకు తప్పించుకుంటున్నారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఈ నెల 15వ తేదీన జరగబోయే విచారణకు సునీల్ కుమార్ కచ్చితంగా హాజరు కావాల్సిందేనని రఘురామ డిమాండ్ చేశారు.

**బెయిల్ కోసం మరో అధికారి ప్రయత్నాలు**

ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ గురించి కూడా రఘురామ ప్రస్తావించారు. తనను హింసిస్తున్న సమయంలో సునీల్ నాయక్ పక్క గదిలో కూర్చొని పర్యవేక్షించారని 164 స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నట్లు గుర్తుచేశారు. ఇటీవల బీహార్ హైకోర్టు నుంచి పొందిన ప్రొటెక్షన్ రద్దు కావడంతో, సునీల్ నాయక్ గుంటూరులోని సెకండ్ డిస్ట్రిక్ట్ కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇది ఆయన తప్పు చేశారనడానికి నిదర్శనమని, ఆయనకు బెయిల్ వస్తుందని తాను అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు.

**సుప్రీంకోర్టు కేసును కొట్టేయలేదు**

కొందరు తన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. తాను బెయిల్ కోసం దరఖాస్తు చేసినప్పుడు, సీబీఐ విచారణ కోసం ముందుగా హైకోర్టును ఆశ్రయించాలని మాత్రమే సుప్రీంకోర్టు సూచించిందని, కేసును ఎక్కడా కొట్టివేయలేదని స్పష్టం చేశారు. తనపై జరిగిన హింస వాస్తవమేనని సికింద్రాబాద్ మిలిటరీ ఆసుపత్రి నివేదిక స్పష్టంగా ధృవీకరించిందని ఆయన పునరుద్ఘాటించారు.

**కుల రాజకీయాలపై ఘాటు స్పందన**

సస్పెన్షన్‌కు గురైన సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ చేసిన రాజకీయ వ్యాఖ్యలను రఘురామ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్యమంత్రి పదవి కాపులకు ఇవ్వాలంటే దళిత పంచాయతీ జరగాలంటూ వ్యాఖ్యానించిన సునీల్ కుమార్, కేవలం ముగ్గురు దళిత నేతల పేర్లనే ప్రస్తావించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఆ ముగ్గురే దళితులా? మీ సామాజిక వర్గానికి చెందిన వారే దళితులా?" అని ప్రశ్నించారు. మతం మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును, జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ లేఖను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని హితవు పలికారు. ఇక, హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ అగ్రహీరో బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమాకు అడ్డంకులు తొలగి, ఈ నెల 12న విడుదల కానుండటం సంతోషంగా ఉందని రఘురామ తెలిపారు.

# ఇండిగోను తక్షణమే జాతీయం చేయండి

- మొదటి పేజి తరువాయి

ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇండిగోకు కేటాయించిన స్లాట్లలో 5 శాతం మేర కోత విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.డీజీసీఏ తాజా నిర్ణయంతో ఇండిగో నడిపే విమానాల సంఖ్యలో సుమారు 110 సర్వీసులు తగ్గే అవకాశం ఉంది. ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు, ఇండిగో వైఖరిపై రాజకీయ నేతల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సీపీఐ అగ్రనేత నారాయణ ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. ఇండిగో సంస్థను తక్షణమే జాతీయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కేంద్రం విధించిన నిబంధనలను పాటించకుండా ఇండిగో యాజమాన్యం బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పౌర విమానయాన రంగంలో ఇండిగోకు 64 శాతం వాటా ఉందని, ప్రభుత్వ రంగంలో విమానయాన సంస్థలు లేకపోవడం వల్లే ఇలాంటి సంక్షోభాలు తలెత్తుతున్నాయని నారాయణ విమర్శించారు.

# ఈసీని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

చట్టాలను మార్చారని రాహుల్ విమర్శించారు. ఓట్ల దొంగతనంపై తాము ఎన్నో ఆధారాలు సమర్పించినా ఈసీ నుంచి కనీస స్పందన కరువైందని మండిపడ్డారు. బీజేపీకి అనుకూలంగానే ఎన్నికల షెడ్యూళ్లను ప్రకటిస్తున్నారని, పోలింగ్ ముగిసిన 45 రోజుల తర్వాత సీసీటీవీ ఫుటేజీని ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. హర్యానా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన ఒక మోడల్‌కు 23 ఓట్లు ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఓటర్ల జాబితాలను ఎలా తారుమారు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నలు సంధించారు.

1. సీఈసీ స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?
2. ఎస్ఐఆర్ ప్రక్రియలపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో, ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
3. ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?... అని ప్రశ్నించారు.

# తెలంగాణను మళ్లీ ఆంధ్రోళ్ల చేతిలో పెట్టే కుట్ర జరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ కీలకమైన రోజున ఆయన అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కష్టపడి సాధించుకున్న తెలంగాణ నేడు దోపిడీ దొంగల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మే పనిలో నిమగ్నమయ్యారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన తెలంగాణను మళ్లీ ఆంధ్ర నాయకుల చేతుల్లో పెట్టేందుకు కుట్ర జరుగుతోందని, ప్రజలు ఈ కుట్రలను గమనించి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా భీమగల్ పట్టణంలో జరిగిన 'విజయ్ దివస్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాకారమైందని, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ.. "కేసీఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకున్న తెలంగాణను 'ఈన కాచి నక్కల పాలు' చేసినట్లుగా దోపిడీ దొంగలకు అప్పగించారు. రాష్ట్రంలో రాక్షసుల, రాబందుల పాలన కొనసాగుతోంది" అని మండిపడ్డారు. సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

# ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు

- మొదటి పేజి తరువాయి

ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ ద్వారా సమాచారం అందించింది.దేశవ్యాప్తంగా ఈ బ్యాచ్‌లో మొత్తం 179 మంది ఐఏఎస్‌లుగా ఎంపిక కాగా, వారిలో 8 మందిని ఏపీకి కేటాయించారు. రాష్ట్రంలో పరిపాలనను మరింత వేగవంతం చేసి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ కొత్త అధికారులు దోహదపడనున్నారు. త్వరలోనే వీరంతా రాష్ట్ర ప్రభుత్వంలో విధుల్లో చేరనున్నారు.ఏపీ క్యాడర్‌కు కేటాయించిన వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారు. బన్నా వెంకటేశ్, ఏఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె. ఆదిత్య శర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ)లకు ఏపీ క్యాడర్ లభించింది. వీరితో పాటు హరి ఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (ఉత్తరప్రదేశ్) కూడా ఏపీకి రానున్నారు.అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అధికారులను ఇతర క్యాడర్లకు కేటాయించినట్లు డీవోపీటీ తన లేఖలో స్పష్టం చేసింది. చెన్నంరెడ్డి శివగణేష్‌రెడ్డిని ఏజీఎంయూటీ (అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్ర పాలిత ప్రాంతాలు) క్యాడర్‌కు, పి.సురేశ్ ను తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారు.

# సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీకి ఓటు హక్కు విషయంలో దాఖలైన పిటిషన్ విచారణకు స్వీకరించిన కోర్టు.. వివరణ ఇవ్వాలంటూ తాజాగా సోనియాను ఆదేశించింది.భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే సోనియా గాంధీ ఓటరుగా నమోదు చేసుకున్నారని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. దీంతో తాజాగా సోనియా గాంధీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన కోర్టు.. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

**ఏమిటీ వివాదం..**

ఇటలీ పౌరురాలైన సోనియా గాంధీ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో వివాహం తర్వాత భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని పొందారు. అంతకుముందే.. అంటే 1980 నాటికే ఢిల్లీ ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని పిటిషనర్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎన్నికల చట్టాల ఉల్లంఘనేనని విమర్శిస్తున్నారు.

ఓటు హక్కు కోసం సోనియా గాంధీ నకిలీ పత్రాలు సమర్పించి ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 1980లో సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చిన తర్వాత తిరిగి 1982లో తొలగించారని, ఆపై 1983 జనవరిలో తిరిగి ఓటరు జాబితాలో చేర్చారని పిటిషనర్ ఆరోపించారు.

# ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు...

- మొదటి పేజి తరువాయి

లోపాల కారణంగా ప్రయాణికులకు కలిగించిన తీవ్ర ఇబ్బందులకు సంస్థను బాధ్యుల్ని చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలు పాటించని ఏ ఎయిర్‌లైన్స్ సంస్థను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సంక్షోభం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇండిగో తన రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించాలని డీజీసీఏ ఆదేశించింది. షెడ్యూళ్లను సమర్థంగా నిర్వహించడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్ చేసినట్లు ఇండిగో తెలిపిందని రామ్మోహన్ నాయుడు సభకు వివరించారు. ఈ నెల 5 నుంచి 15 వరకు రద్దయిన విమానాల రిఫండ్లు, బ్యాగేజీ సమస్యలు మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రయాణికులను ఆదుకోవడానికి విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధించిందని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా రీబుకింగ్‌లు చేశారని తెలిపారు. పైలట్లు, సిబ్బంది రోస్టరింగ్ నిబంధనల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

మంత్రి ప్రకటన అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దేశంలో పటిష్ఠమైన, ప్రయాణికులే ప్రథమ ప్రాధాన్యతగా ఉండే విమానయాన రంగాన్ని నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# అనిల్ అంబానీ కుమారుడిపై సీబీఐ కేసు

- మొదటి పేజి తరువాయి

ఆఫ్ ఇండియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ కేసులో జై అన్మోల్‌తో పాటు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కంపెనీ మాజీ సీఈఓ రవీంద్ర సుధాల్కర్‌లను కూడా నిందితులుగా చేర్చారు. చీటింగ్, నేరపూరిత కుట్ర, నిధుల దుర్వినియోగం ద్వారా బ్యాంకుకు రూ.228.06 కోట్ల నష్టం కలిగించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.సీబీఐకి అందిన ఫిర్యాదు ప్రకారం, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ వ్యాపార అవసరాల కోసం బ్యాంకు నుంచి రూ.450 కోట్ల వరకు రుణ సదుపాయం పొందింది. అయితే, కంపెనీ సకాలంలో వాయిదాలు చెల్లించడంలో విఫలమవడంతో 2019 సెప్టెంబర్ 30న ఈ ఖాతాను నిరర్థక ఆస్తిగా (%చీూూ%) వర్గీకరించారు.అనంతరం గ్రాంట్ థార్న్‌టన్ సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో కంపెనీ రుణాలుగా పొందిన నిధులను ఇతర అవసరాలకు దారి మళ్లించినట్లు తేలింది. ప్రమోటర్లు, డైరెక్టర్ల హోదాలో ఉన్న నిందితులు ఖాతాలను తారుమారు చేసి, నిధులను పక్కదారి పట్టించి బ్యాంకును మోసం చేశారని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఫిర్యాదులో ఆరోపించింది. ఈ కేసులో భాగంగా సీబీఐ అధికారులు కంపెనీకి సంబంధించిన పత్రాలు, లోన్ అకౌంట్లను పరిశీలించనున్నారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## అద్దంకి నియోజకవర్గంలోని
# పలు రోడ్ల నిర్మాణానికి 21.66కోట్ల నిధులు మంజూరు

- విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్
గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లు.



పెనపవర్, డిసెంబర్ 9,అద్దంకి: అద్దంకి నియోజకవర్గానికి పంచాయతీరాజ్ శాఖ నకీలకమైన రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి 21.66కోట్ల రూపాయలు నిధు మంజూరైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పలు రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చయడం జరిగిందన్నారు మంజూరైన రోడ్లు మరియు నిధులు వివరాల 1.93 కోట్లతో దైవాలరావూరు నుండి పమిడిపాడు వరకు (వయా బొల్లవరప్పాడు) రోడ్డు అభివృద్ధి2.28 కోట్లతో ఎన్.ఆర్.టీ రోడ్డు నుంచి బొడ్డువానిపాలెం వరకు రోడ్డు నిర్మాణం1.60 కోట్లతో ఎంఆర్ రోడ్డు నుంచి ఓల్డ్ మద్రాస్ రోడ్డు వరకు (వయా కె. రాజుపాలెం, కొరిశపాడు మండలం) రోడ్డు అభివృద్ధికి4.10 కోట్లతో కొండమంజులూరు గ్రామం నుండి కల్లంవారిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం4.35 కోట్లతో ఉప్పుమాగులూరు గ్రామం నుండి కొణిదెన గ్రామం వరకు రోడ్డు అభివృద్ధి2.91 కోట్లతో బొమ్మనంపాడు నుండి చెరుకుంపాలెం వరకు రోడ్డు నిర్మాణం3.25 కోట్లతో కాకానివారిపాలెం నుండి బొమ్మనంపాడు వరకు రోడ్డు అభివృద్ధి1.24 కోట్లతో నాగులపాడు నుండి కొంగపాడు డొంక వరకు రోడ్డు నిర్మాణం కొరకు ఈ రోడ్ల అభివృద్ధి పనుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కూడా అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు


# రాబోయే ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచే పోటీ రజిని స్పష్టం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 :చిలకలూరిపేట: పట్టణంలోని తన నివాసంలో మంగళవారం మాజీ మంత్రి విడదల రజిని మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.చిలకలూరిపేటనియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మొత్తం 64,511 సంతకాలు సేకరించినట్లు వెల్లడించారు.రజిని తెలిపారు,కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం తీసుకోవడంతో, వైఎస్సార్సీపీ నిరసనలు చేపట్టిందని చెప్పారు.సేకరించిన సంతకాలను త్వరలోనే పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించనున్నట్లు తెలిపారు.చిలకలూరిపేట జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఒక పోలీసు అధికారి కుమారుడు కావడం దురదృష్టకరమని, ప్రభుత్వం చట్ట ప్రకారం తగిన చర్యలుతీసుకోవాలని కోరారు. పోలీసులు తమ సహోద్యోగుల పిల్లలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆమె విమర్శించారు. వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడమే పోలీసుల పని అయిందని ఆమె ఆరోపించారు. ఐదుగురు కుటుంబాల్లో విషాదం నింపిన వారిని కఠినంగా శిక్షించాలని,అలాగే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ కుటుంబాలకు సహాయం అందించాలన్నారు.బీసీ మహిళపై తప్పుడు ప్రచారం చేయడం టీడీపీ నేతల లక్ష్యమని వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నుంచే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్నవదంతులను నమ్మవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## అన్నా క్యాంటీన్ల నిర్వహణకు
# రూ.లక్ష విరాళ మిచ్చిన చెంచు పున్నయ్య : ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 : చిలకలూరిపేట: పేదల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్ల నిర్వహణకు దాతలు తమవంతు చేయూత అందించడం.. ప్రభుత్వ సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం కూడా గొప్ప ప్రజాసేవే అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ వాస్తవ్యులు, మాజీ మున్సిపల్ కమిషనర్ బొగ్గవరపు చెంచు పున్నయ్య తన సతీమణి బొగ్గవరపు రామ తులశమ్మ జ్ఞాపకార్థం అన్నా క్యాంటీన్ల నిర్వహణకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ప్రత్తిపాటి చెప్పారు. చెంచు పున్నయ్య ఇచ్చిన నగదు చెక్కును సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి స్వయంగా అందజేసి, దాత సేవా గుణం గురించి తెలియచేయడం జరిగిందన్నారు. చెంచు పున్నయ్య గతంలో కూడా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారని, రాజకీయాలకు దూరమయ్యాక కూడా ప్రజలకు మంచి చేస్తున్న ఆయన సద్గుణాన్ని నియోజకవర్గ ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి ఈ సందర్రేగా సూచించారు.



## చల్లపల్లి లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన
# ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ



పెన్ పవర్ చల్లపల్లి డిసెంబర్ 9ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వరమ్మ తన సిబ్బందితో కలిసి మంగళవారం చల్లపల్లిలోని మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. బ్రాండ్ల రకాలు వాటి కోడింగ్లు రిజిస్టర్లను పరిశీలించారు. రాజు సూర్య వైన్ షాపులో రిజిస్టర్ల సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మున్ ముందే ఇలాంటి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆమె వెంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జి.జీ.హెచ్ వైద్య సేవలు ఆదర్శం కావాలి..

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...



పెన్ పవర్,గుంటూరు, డిసెంబరు 9 : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఆదర్శవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. జి.జి.హెచ్, గనులు భూగర్భ శాఖలపై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్రేగా కలెక్టర్ మాట్లాడుతూ జీజీహెచ్ కు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ఎన్నో అపురూప ఘట్టాలు చూసిన పరిస్థితులు ఉన్నాయని, అటువంటి ఆసుపత్రి లో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇస్తుందని పేర్కొంటూ అంతే స్థాయిలో వైద్య సేవలు అందించి ప్రజలకు చేరువ కావలసిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో వైద్య సేవలు పట్ల పలు ఆరోపణ రావడం బాధాకరమని ఆమె పేర్కొంటూ ఆసుపత్రి పేరు ప్రఖ్యాతులు ఇనుమడించుటకు

అందులో పనిచేస్తున్న ప్రతి వైద్యుడు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అంటారని అటువంటి ఉన్నత వృత్తిలో ఉంటూ సంతృప్తికరమైన సేవలు అందించాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ నొక్కి చెప్పారు. రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సరైన సమయంలో వైద్యం అందకపోవడం, అంబులెన్సు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలుపై ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. సంపూర?మైన మార్పులు రావలసిన అవసరం ఉందని ఇందుకు పటిష్టమైనటువంటి పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేదలు ఎక్కువగా చికిత్స కొరకు వచ్చే ఆసుపత్రి అని ఇందులో నాణ్యమైన వైద్యాన్ని అందించడం అవసరమన్నారు. వసతి, భోజన సౌకర్యాలు మెరుగుపడాలని చెప్పారు. అవసరమైన అన్ని మందులు సిద్ధంగా ఉండాలని, మెరుగైన వైద్యం అందించుటకు వైద్యులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించి వారి హృదయాల్లో వైద్యులు నిలిచిపోవాలని సూచించారు.

స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

స్క్రబ్ టైఫస్ ఫీవర్లు వివిధ ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నయని వీటిపట్ల జిజిహెచ్ పూర్తి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ మంచి వైద్యం అందించుటకు వైద్యులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

అక్రమ మైనింగ్ ను నివారించాలి

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ రవాణా జరగడం, తవ్వకాలు జరగడం వంటి అంశాలను వివిధ మీడియాలో వస్తున్నాయని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఎక్కడ అక్రమ వారి ఇద్దరూ జరగరాదని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న క్వారీలు తదితర అంశాలపై సంపూర? నివేదికను సమర్పించాలని ఆమె ఆదేశించారు. అక్రమ రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీజ్ చేయాలని ఆదేశించారు. తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలో బండరాల్లో దొర్లుకుంటూ రావడం పట్ల కలెక్టర్ గనుల శాఖ అధికారులను ప్రశ్నిస్తూ అటువంటి వాటిపై తీసుకున్న చర్యలను అడిగారు. ఇటువంటి అంశాలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, గనులు భూగర్భశాఖ ఉపసంచాలకులు తదితరులు పాల్గొన్నారుల

# శీ వాసవి సేవ కమిటీ పర్యవేక్షణలో అన్నప్రసాద కార్యక్రమం

కారంపూడి:పల్నాడు జిల్లా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీకు గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల (ప్రకాష్) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగినది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, ఆతుకూరి అంజని, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, కోట వరలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మీ మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు



# అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు

## రూ.1.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..ఎమ్మెల్యే నసీర్..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 09.రాష్ట్రంలో గత ఐదేళ్లలో జగన్ విధ్వంస పాలన నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వికాసం వైపు పయనిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం స్థానిక రాహుల్ గాంధీ నగర్, మద్దిరాల కాలనీ, మంగళదాస్ నగర్ ప్రాంతాల్లో రూ.1.46 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే రూ.26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. పేద వర్గాలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు అధిక శాతం నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. గత జగన్ ప్రభుత్వంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలను పట్టించుకోలేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో కనీసం మురుగు కూడా తీయని పరిస్థితి ఉండేది స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని డివిజన్లలో అభివృద్ధికి పునాదులు వేశామని తెలిపారు. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, మురుగునీరు రోడ్లపై నిలుస్తుందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షాజీలా, కార్పొరేటర్ రెహానా, వెల్చూరి కిరణ్, సయ్యద్ అన్వార్, పిచ్చిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు పఠన్ జాబి, మొవ్వ శైలజ, చట్టు కనకరావు, బెళ్ళ వెంకటేశ్వరరావు,ధరణికొటా వెంకటేశ్వరరావు, అనిల్, వసు ఖాసీం బాబు, బషీ, లక్ష్మీనారాయణ, యడ్లపాటి రమాదేవి, సాంబశివరావు, అంకమ్మదాసు, నూర్, ఇమ్రాన్, మాష్టానరావు, సుభాని, డేవిడ్, రాకేష్, దిలీప్,కోటి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనల పేరిట రైతుల్ని నష్టపరిస్తే ఎలా?

**సీసీఐ కొనుగోలు కేంద్రాన్నితనిఖీ చేసి, రైతులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 : నాదెండ్ల : సీసీఐ కొనుగోళ్లపై పత్తి రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఎంతో కష్టపడి పత్తిని తీసుకొస్తే నిబంధనల పేరిట వెనక్కు పంపడం న్యాయం కాదని, నాణ్యత తక్కువ ఉన్న పత్తికి కూగా తగిన ధర నిర?యించి కొనుగోలు జరిపి రైతులకు న్యాయం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సీసీఐ, మార్కెటింగ్ అధికారులకు సూచించారు. నాదెండ్ల మండలం గణపవరంలోని వెంకటకృష? ఎంటర్ ప్రైజెస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రత్తిపాటి తనిఖీచేశారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. అనంతరం సీసీఐ, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, పట్టువిడుపులతో వ్యవహరించి వారిని ఆదుకోవాలని ప్రతిపాటి సీసీఐ అధికారుల్ని కోరారు. అనంత రం విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని వెనక్కు తీసుకెళ్లడం ఎంత కష్టమో ఆలోచించాలిమొంథా తుపాన్ వల్ల, అధికవర్షాల వల్ల పత్తి నాణ్యతలో 5 శాతం తేడా వచ్చిందని, దాంతో గుడ్డికాయ ఎక్కువగా ఉన్నపత్తిని తీసేసి, మంచి పత్తికి తగిన ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, కానీ సీసీఐ ఆదేశాలు అలా లేవని అధికారులు చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. దూరాభారం నుంచి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పత్తిని మరలా వెనక్కు తీసుకెళ్లాలంటే ఏ రైతుకైనా ఇబ్బందేనన్న ప్రత్తిపాటి.. ధర తగ్గించి,.. నాణ్యతలేని సరుకును మినహాయించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఇదే అంశాన్ని ఇక్కడున్న బయ్యర్లతో మాట్లాడితే, వారు తాము అలా సీసీఐ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు చేపట్టలేమని చెప్పినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరి స్తానని కలెక్టర్ చెప్పారుసమస్య తీవ్రత.. రైతాంగం ఇబ్బందుల దృష్ట్యా వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా, వారు కూడా గుడ్డికాయ ఉన్న పత్తిని మినహాయించి మిగిలిన దాన్ని మంచి ధరకు తీసుకోవాలని బయ్యర్లకు సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రైతుల కష్టాలు, తన సూచనలపై సీసీఐ జీఎంతో మాట్లాడతానని, నిబంధనలు సడలిచేంలా చూస్తానని కలెక్టర్ తెలిపినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొనుగోళ్లు 5 రోజులు జరిగేలా చేడతామని ఈ సందరరేగా సీసీఐ అధికారులు ప్రత్తిపాటికి చెప్పారు.పత్తి కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళతానుఎంత పత్తిని కొనుగోలు చేసినా రైతు కష్టం.. నష్టం భరించలేనిది..ఎవరూ పూడ్చలేనిదన్న ప్రత్తిపాటి.. స్లాట్ రిజర్వేషన్ పరిమితిని పెంచాలని అధికారులకు సూచించామన్నారు.30 శాతం కొనుగోళ్ల పరిమితి పెంచితే 1200 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయవచ్చన్నారు. ఒక క్వింటాల్ కు ఎంత గుడ్డికాయ ఉంటుం దో లెక్కించి, దానికి అనుణంగా కొనుగోళ్లు చేపట్టేలా చూడాలని సీసీఐ అధికారుల్ని, బయ్యర్లను కోరడం జరిగిందన్నారు. సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకెళ్లి,, సీసీఐ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి.. రైతుల సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. స్లాట్ రిజర్వేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా కాకుండా జిల్లాలవారీగా అమలు చేసేలా ప్రభుత్వంతో మాట్లాడతామని ప్రత్తిపాటి తెలిపారు.ప్రస్తుతం మూడు రోజులు మాత్రమే కొనసాగుతున్న కొనుగోళ్లను 5 రోజులకు పెంచాలి గతంలోనే కలెక్టర్ కు సూచించామని, దానిపై సీసీఐ అధికారులు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. స్లాట్ రిజర్వేషన్ రైతులకు అనుకూలంగా ఉంటేనే వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఏదిఏమైనా బయ్యర్లు కాస్త పారదర్శకంగా వ్యవహరిస్తేనే రైతుల సమస్య పరిష్కారమవుతుందన్నారు. పత్తిని బూరాల్లో కాకుండా లూజ్ గా తీసుకు రమ్మని బయ్యర్లు కండిషన్ పెట్టారని దాన్ని కూడా తొలగించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. చిలకలూరిపేట పరిధిలో 5 సీసీఐ కొనుగోలు కేంద్రాలుండగా, ఒక్కో కేంద్రంలో 1200 క్వింటాళ్ల చొప్పున రోజుకు 6 వేల క్వింటాళ్లు కొనుగోలు చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. , కానీ కేంద్రాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 40వేల క్వింటాళ్లు మాత్రమే కొన్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఏది ఏమైనా రైతాంగం సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెడితేనే, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.. సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గుర్రం నాగపూర? చంద్రరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సిసిఐ అధికారులు, మార్కెటింగ్ అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## సంతమాగులూరులో మండల స్థాయి స్పెల్ బీ పోటీలు



పెన్ పవర్, డిసెంబర్ 09, అద్దంకి :నియోజకవర్గం లోని మండల కేంద్రమైన సంతమాగులూరు లోని యస్సి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన స్పెల్ బీ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ పోటీలకు సంతమా గులూరు మండల లోని అన్ని గ్రామాలలో ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈరోజు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్పెల్ బీ కార్యక్రమం -2025 నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ప్రధాన లక్ష్యం గా విద్యార్థుల కు ప్రాథమిక తరగతులలోనే విద్యార్థులకు వర్డ్ పవర్ మరియు స్పెల్లింగ్ లు అభ్యసనము పెంపొందించుట గురించి విద్యార్థులలో స్టేజి ఫియర్ లేకపోవుట ఆత్మవిశ్వాసముతో, తడబాటు లేకుండా సమాధానము చెప్పుట గురించి, మండల స్థాయి విజేతలుగా గర్వపడటం .అనే అంశం లతో ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణను విద్యార్థులకు అందించుట గురించి ఈ స్పెల్ బి పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంఈఓలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ ఆధ్వర్యంలో స్పెల్ బీ -2025 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .ఒక్కొక్క తరగతికి 1500 పదాలతో ఇంగ్లీష్: 500బీ లెక్కలు:500బీ సైన్స్: 500 పోటీలు ఏర్పాటు చేశారు.ఒక్కొక్క తరగతి నుండి 12 టీములు పాల్గొన్నాయని యం ఈ ఓ కోటేశ్వరరావు తెలిపారు. 3,4,5 తరగతుల నుంచి 12 చొప్పున మొత్తం 36 టీముల పదాల అభ్యసనకు సిద్ధమయ్యారు.ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తమ పిల్లలకు ప్రత్యేక శిక్షణను అందించి పోటీలకు సన్నద్ధం చేసినట్లు తెలిపారు. చవిటిపాలెం, రామిరెడ్డిపాలెం పాఠశాలల నుండి వచ్చిన టీములకు సమాన పాయింట్లు రావడంతో ఉత్కంఠగా సాగింది. ఆ విద్యార్థులకు మరో రౌండ్ ఏర్పాటు చేసి, అందులో ఎక్కువ పాయింట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటించారు. తరగతుల వారీగా గెలుపొందిన స్కూళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఐదవ తరగతిలో ఎంపీపీఎస్ రామిరెడ్డిపాలెం ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ద్వితీయ స్థానంలో ఎంపీపీఎస్ (హెచ్ ఈ-పాత),తృతీయ వచ్చేసి ఎంపీపీ ఎస్ కాలనీ, సంతమాగులూరు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా నాలుగో తరగతిలో జడ్పీహెచ్ఎస్ ఏల్చూరు (ఉర్దూ) ప్రథమ స్థానంలో నిలిచింది.ద్వితీయ స్థానంలో ఎంపీపీఎస్ ( హెచ్ డబ్ల్యు) తంగేడుమల్లి, తృతీయలో జడ్పీహెచ్ఎస్, కొప్పరం గెలుపొందారు. చివరిగా మూడో తరగతిలోప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎంపీపీఎస్ చవిటిపాలెం నిలవగా,తృతీయలో ఎంపీపీ ఎస్ రామిరెడ్డిపాలెం విద్యార్థులు విజయం సాధించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విజేతలకు ప్రోత్సాహక బహుమతులను ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ లచేతులు మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## పీ-4తో పేదరిక నిర్మూలన...ఎమ్మెల్యే గళ్ళా మాధవి..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 09.: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వరాంధ్ర 2047 లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్ర ˇమాలను రూపకల్పన చేస్తూ ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పీ-ఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదరిక రహిత రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి అభివృద్ధికి మార్గదర్శులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ....గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పీ - 4 కార్యక్రమంలో ఇప్పటికే అనేక మంది మార్గదర్శులు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబా ాలను దత్తత తీసుకుని విద్య, వైద్యం, ఇతర సహాయ సహకారాలతో ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 19,000 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో ఇప్పటికే 11,000 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో భాగంగానే ఈ నెల 11వ తేదీన 21వ డివిజన్ కృష?బాబు కాలనీలో వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 700కు పైగా బంగారు కుటుంబాలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హెల్త్ పరంగా ఆ ప్రాంతాన్ని వికాస్ హాస్పిటల్స్ మార్గదర్శిగా దత్తత తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి బంగారు కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని, పీ-ఫోర్ వంటి అదుతేమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు

# ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణ కోసమే 'సంజీవని

**సమగ్ర ఆరోగ్య భద్రతా పథకమైన సంజీవనితో ప్రజల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 : చిలకలూరిపేట: ప్రజలెవరూ తమ ఆరోగ్య సమస్యలపై అధైర్యపడ వద్దని, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల్ని కూటమిప్రభుత్వం ఉచితంగానే అందించబోతోందని, రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపార మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం, లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నగదు చెక్కుల్ని పంపిణీ చేసి, వారి కుటుంబ పరిస్థితులు..అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల సమగ్ర ఆరోగ్య బీమారాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరక ఆరోగ్య బీమా అందించే విప్లవాత్మక యూనివర్సల్ హెల్త్ పాలసీని అందిస్తూ సంజీవని పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త పథకానికి శ్రీకారం చుట్టనున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సమగ్రఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆయన చేస్తున్న ఆలోచన. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా కొనసాగుతున్న ఆయన పనితీరును ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి కోరారు. సంజీవని పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాకుప్పలో అమలుచేసి సత్ఫలితాలు సాధించారని, త్వరలోనే రాష్ట్రమంతా అమల్లో పెట్టనున్నట్టు మాజీమంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరసీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన అనంతరం.. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి..వారి విజ్ఞప్తులు పరిశీలించి, సమస్యల్ని అధికారులకు తెలియచేశారు. వారంలో సమస్యలు పరిష్కారం కావాలని, అర్జీదారులతో నేరుగా తానే మాట్లాడతానని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టం చేశారు. రోడ్లు..డ్రైనేజ్ లనిర్మాణం.. పింఛన్లకు సంబంధించిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి యంత్రాంగానికి సూచించారుకార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, అంబటి సోంబాబు , కోడె హనుమంతరావు , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## పేట ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్నదానం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 : చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే) కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.కుటుంబ సభ్యులలో ఒకరు తమ అమ్మమ్మ జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి హాజరై, తమ చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానంచేశారు.ఈ సందర్భంగా షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమ జీవితంలో విలువైన అనుభవాలను, ఆశీర్వాదాలను అందించే వృద్ధులకు సేవ చేయడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయనఉద్ఘాటించారు.కేవలం వృత్తి పరమైనబాధ్యతలతో పాటు, ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. తమ అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక మంచి కార్యక్రమం ద్వారా ఇతరుల ఆకలి తీర్చడానికి కృషి చేసిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి, గూడూరు సుబ్బు, కొచ్చర్ల చందు, పెనుమల మనోహర్, నరసింహాల శ్రీకాంత్ మరియు సభ్యులు వృద్ధాశ్రమం నిర్వాహకులు మరియు పలువురు పాల్గొన్నారు.


## మాస్టర్ ప్లాన్ పై ఈ నెల11 వ తేదీన ప్రజలకు అవగాహన సదస్సు



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 9:జనవరి 4వ తేదీ వరకు అభ్యంతరాలపై గడువు పెంపు బాపట్ల పట్టణ మాస్టర్ ప్లాన్ విధివిధానాలపై ఈ నెల 11వ తేదీన పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నా మని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల వినతులు, ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ పై పురపాలక సంఘ కార్యాలయంలో 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని ప్రజలందరూ పాల్గొని మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు సలహాలు,సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ విధానంపై అభ్యంతరాలు తెలపడానికి జనవరి 4వ తేదీ వరకు గడువు పెంచామని ఏమైనా అభ్యంతరాలు తెలిపేవారు జనవరి 4వ తేదీ లోపు మీ అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియచేయాలని కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రజలకు తెలిపారు.


## జాతీయస్థాయి యోగా పోటీలకు వేదిక కానున్న బాపట్ల నియోజకవర్గం

# ప్రతిష్టాత్మకంగా నిర్వహించి యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుదాం




పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్9:జిల్లెల్లమూడిజాతీయస్థాయి యోగాసన పోటీలకు బాపట్ల నియోజకవర్గం వేదిక కానున్నదని, బాపట్ల మండలంలోని జిల్లేళ్లమూడి విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో డిసెంబర్ 27 28 29 తేదీలలో జరిగే ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు.మం గళవారం బాపట్ల మండలంలోని జిలేళ్ళ మూడి గ్రామంలో విశ్వజనని పరిషత్ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పరిశీలించారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన అభ్యర్థులు ఈ పోటీలకు తరలి రానున్న నేపథ్యంలో వారికి వసతి,బస, భోజనం తదితర ఏర్పాట్లు అదేవిధంగా పోటీలు జరిగే ప్రదేశం, సభాస్థలి వంటి వివిధ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పలువురు మంత్రులు, అతిధులను ఆహ్వానించి , ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ద్వారా యోగ విశిష్టతను మరో మారు సమాజానికి చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఆంధ్ర యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాద్ రెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష?, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, డాక్టర్ సిద్ధార్థ, వీరభద్ర రావు, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాల

## లింగంగుంట్ల వద్ద రోడ్డు ప్రమాదం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09 : చిలకలూరిపేట : మండలంలోని లింగం గుంట్ల వద్ద మంగళ వారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నరసరావుపేట నుంచి చిలకలూరిపేట వైపునకు విద్యుత్ స్తంభాలు లోడుతో వస్తున్న ఒక భారీ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, లారీ లింగం గుంట్ల ప్రాంతానికి చేరుకోగానే, రహదారిపై అడ్డుగా ఉన్న గేదెల మందను తప్పించే క్రమంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో లోడుతో ఉన్న లారీ ఒక్కసారిగా బోల్తా కొట్టింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు

## పాత గుంటూరు పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ నిర్వహించిన డీఎస్పీ అబ్దుల్ అజీజ్..



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 09.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జందాల్, ఆదేశాల మేరకు, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ రిజిస్టర్లు, కేసు డైరీస్, సీసీటీన్స్ అప్‌డేషన్, పెండింగ్ కేసులు, రికార్డుల సంరక్షణ, సిబ్బంది పనితీరును సవివరంగా పరిశీలించారు.పోలీస్ అధికారులతో, సిబ్బందితో సమావేశమై కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు ఇచ్చారు.ప్రజల భద్రత, సమస్యల పరిష్కారంలో గుంటూరు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు..

# కర్లపాలెం మండలంలో కలెక్టర్ వినోద్ కుమార్ సుడిగాలి పర్యటన



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 9:రైతు సేవ కేంద్రాలలో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితంగా ఇస్తాం, రైతులే సంచులు తెచ్చుకుంటే డబ్బులు ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం, యేట్రవారిపాలెం గ్రామం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో కలెక్టర్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వివాదాస్పదమైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లలో కలియతిరిగారు. వ్యాపారాలు బాగానే సాగుతున్నాయా అంటూ చిరు వ్యాపారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపలు ఎక్కడ పట్టుకుంటారు, విక్రయించడంలో ఇబ్బందులు, సమస్యలు, ఎంత ఆదాయం వస్తుదంటూ ఆరా తీశారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తిగా ఉండే అర్హులైన వారికి కేటాయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం పంట సాగు చేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మీరు పండించిన వారి పంట కోత ముగియగానే ఎక్కడ విక్రయిస్తారు. ఎంత డబ్బులు వస్తాయని రైతులతో మాట్లాడారు. బయట మార్కెట్లో ఉన్న ధరపై ఆరా తీశారు. అంతకంటే ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతు సేవ కేంద్రాలకు వచ్చి మీ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు సూచించారు. మీ ధాన్యం ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్ పట్టలను ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఇక్కడ మీ ధాన్యం తెచ్చుకోవడానికి గోనె సంచులు ఉచితంగా ఇస్తామన్నారు. గోనె సంచులు మీరే తెచ్చుకుంటే అందుకు డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతు సేవ కేంద్రాల వద్ద వాహనాలు అందుబాటులో ఉన్నాయని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్ ఎస్ కె లో సిద్ధంగా ఉన్న 1,233 గోనె సంచులను ఆయన పరిశీలించారు. రైతులకు వాటిని చూపించి, మీకోసమే సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని మేలు పొందాలని కోరారు ఆయన వెంట ఆర్డిఓ పి.గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మండల తహసిల్దార్ షాకీర్ పాషా, తదితరులు ఉన్నారు

# గంగమ్మల జాతర సందర్భంగా అమ్మవార్లకు సారె సమర్పణ కార్యక్రమం



శ్రీకాళహస్తి, పెన్ పవర్,డిసెంబర్ 09 :దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తిలో అత్యంత వైభవంగా నిర్వహించే ఏడు గంగమ్మల జాతర సందర్భంగా, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరఫున అమ్మవార్లకు సారె సమర్పణ కార్యక్రమం నేడు ఘనంగా జరిగిందిశ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,ఈవో, పాలక మండలి సభ్యులు, ఆలయ అలంకరణ మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. అనంతరం సాంప్రదాయ విశిష్టతతో ఊరేగింపు ఏర్పాటు చేసి, సారెను ఏడు గంగమ్మల ఆలయం వద్దకు తీసుకెళ్లి సమర్పించారు.సారె సమర్పణ వేడుకను వీక్షించేందుకు వేలాది మంది భక్తులు, స్థానికులు, కార్యకర్తలు హాజరై జాతర వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారభక్తి, భద్రత, సంప్రదాయ పరిరక్షణపై కూటమి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతను ఈ వేడుక మరోసారి స్పష్టంచేసింది.అమ్మవారి కటాక్షం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని పూజలు నిర్వహించిన నేతలు ఆకాంక్ష తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్ ,దేవస్థానం చైర్మన్ కొట్టేసాంప్రసాద్,మరియు ధర్మకర్తల మండలి సభ్యులు,కూటమి నాయకులు మరియు తదితరులు భారీగా పాల్గొన్నారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
శ్రీ పొట్టి శ్రీరాములు
తిరుపతి | నెల్లూరు | చిత్తూరు

బుచ్చి. మునిసిపల్ కమిషనర్ డి.బాలకృష్ణ

## రెవెన్యూ విభాగంతో సమీక్ష సమావేశం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 9కార్యాలయంలో నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లను 100% సాధించేలా కృషి చేయాలని రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.టాక్స్ రివిజన్ సర్వే ద్వారా సేకరించిన డేటా మేరకు నూతన భవనాలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, అదనపు అంతస్తులకు పన్నులను విధించి, ఖాళీ స్థలం పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సూచించారు.పన్నులు బకాయిలు ఉన్న అన్ని ఖాళీ స్థలాలలో యజమానులకు సూచనలు జారీ చేస్తూ నోటీసు బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు.దీర్ఘకాల పన్నుల బకాయిలు ఉన్న డబల్ ఎంట్రీ, అన్ అసెస్డ్, అండర్ అసెస్డ్, నాట్రేసేబుల్ అసెస్మెంట్ నెంబర్లను గుర్తించి రెవెన్యూ డేటాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కమిషనర్ ఆదేశించారు.తాగునీటి కొళాయి కనెక్షన్లను నిరంతరం పర్యవేక్షించి కుళాయి పన్నులను క్రమం తప్పకుండా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ రాబడిని పెంచాలని కమిషనర్ సిబ్బందికి సూచించాం ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ పథకాల పట్ల ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, అక్రమ లే ఔట్ లలోని ప్లాట్ల యజమానులు క్రమబద్ధీకరించుకునేలా, అనుమతులు లేకుండా నిర్మించిన అదనపు అంతస్తులవారు బి.పి.ఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారుఈ సమావేశంలో బుచ్చి మునిసిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

పలమనేరు సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్

## ఏజీపీగా కట్టా జగదీష్ కుమార్



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 9,: నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మరియు బార్ అసోసియేషన్ సభ్యులు కట్టా జగదీష్ కుమార్ ను పలమనేరు సీనియర్ అండ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజీపీగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది మంగళ వారం ఈమేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి, పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా ఆయనకు పలువురు టీడీపీ నాయకులు, న్యాయవాదులు మరియు అయన శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా వై.యస్.భారతమ్మ జన్మదిన వేడుకలు

నిరుపేదలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ -ఆటో కార్మికులకు యూనిఫాంలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 09 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైకాపాశ్రేణులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.అనంతరం రోడ్డు పక్కన నివసిస్తున్న నిరుపేదలకు దుప్పట్లు మరియు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. అలాగే ఆటో కార్మికులకు యూనిఫాములు పంపిణీ చేశారఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష,కోగిలి సుబ్రమణ్యం, ఉత్తరాజీ శరవణ కుమార్, కుమార్,శ్రీవారి సురేష్,పఠాన్ ఫరీద్, బుల్లెట్ జయ శ్యామ్ రాయలసాగిరాబి,పసల సుమతమ్మ,కొల్లూరు హరి నాయుడు, మునికృష్ణారెడ్డి, నాగరాజ్,పూడి రవికుమార్,జూమ్లేష, మొదుముడి రవి,బాబు,అస్లాం, పెరుమాళ్ చౌదరి,నారాయణ, బాలిశెట్టి శేఖర్, జీవీకే రెడ్డి, షరీఫ్,ఫిరోజ్,సాదిక్, మహాదేవ, సాయి ,యుగంధర్, దినేష్,వాసు,సురేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



## చెర్లోపల్లి మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 9 తిరుపతి అభివృద్ధి లో భాగంగా నాయుడుపేట బెంగళూరు జాతీయ రహదారి వకుళమాత ఆలయం నుంచి చెర్లోపల్లి జంక్షన్ మీదుగా నూతనంగా నిర్మిస్తున్న 200 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు పరిశీలించారుమాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన స్థానికులతో చర్చించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారుభూములు కోల్పోయిన యజమానులకు టిడిఆర్ బాండ్స్ ద్వారా నష్టం పరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారుఈ సందర్భంగా రోడ్డు పరిశీలనకు వచ్చిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి అధికారులు రోడ్డు నిర్మాణ పనులలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాల గురించి వివరించారురోడ్డుకు ఇరువైపుల సుందరీకరణ పనులు,సెంట్రల్ లైటింగ్, ఫుత్ పాత్,వాకింగ్ ట్రాక్ వంటివి చేపట్టి స్థానిక ప్రజల అవసరానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులను,నిర్మాణ సంస్థ ప్రతినిధులను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఆదేశించారుభవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఈ మాస్టర్ ప్లాన్



రోడ్డు మారుతుందని,తిరుమల కు విచ్చేసే భక్తులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారుఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని స్థానికులు,కూటమి నాయకులు దుశ్శాలవాతో సత్కరించారుఈ కార్యక్రమంలో అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు,స్థానిక కూటమి నాయకులు,స్థానికులు పాల్గొన్నారు

ముగిసిన ఎన్.ఎస్.ఎస్

## యూనిట్ ప్రత్యేక శిబిరం




పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 9,:గంగవరం మండలంలోని మదర్ థెరెసా డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడురోజుల ప్రత్యేక క్యాంపు మంగళ వారం తో ముగిసింది.ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన మరియు వాలాడిక్టోరీ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ ఎమ్.వి. రవీంద్రబాబు,చైర్మన్ సునీల్, అకడమిక్ డెరైక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ దేవేంద్రరెడ్డి,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు,ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో టిడిపిని బలోపేతం చేద్దాం

-మిన్నల్ రవి, డైరెక్టర్



శ్రీకాళహస్తి, పెన్ పవర్, డిసెంబర్ 09 సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో స్వర్గీయ యన్టీఆర్ చేతులమీదుగా ప్రజల ముందుకు వచ్చి గత నాలుగు దశాబ్దాల కాలంలో ప్రజల సేవలో ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో ఉండే నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ దిశానిర్దేశంలో బూత్ స్థాయి నుండి టిడిపిని బలోపేతం చేద్దాం అని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పిలుపునిచ్చారుతెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశించినట్లు మంగళవారం తిరుపతి జిల్లా, సత్యవేదు నియోజకవర్గం, నాగలాపురం మండలంలోని బూత్ నెంబర్ 197, 199, 201, 203, 211, 229 ల పరిధిలో తెలుగుదేశం పార్టీ యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి పార్టీ పరిశీలకుడిగా తాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్ళడం జరిగిందని తెలిపారు.పైన పేర్కొన్న బూతులకు సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు/కార్యకర్తలతో పాటు కొంతమంది తటస్థులను కలిసి వివరాలు సేకరించడం జరిగింది.తమ పరిశీలనలో తెలిసిన లోటుపాట్లను, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సవివరంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి పార్థీపన్, క్లస్టర్ ఇన్ఛార్జి డి.కుమార్, యూనిట్ ఇన్ఛార్జి రుద్రయ్య, మండల నాయకులు చాంద్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారుల



## ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

రాష్ట్రస్థాయికి ఎంపికైన రాచగున్నేరి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఝాన్సీ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 09 :జిల్లాస్థాయిలోని పాఠశాలల్లో సైన్స్ లో విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు కౌశల్ 20 25 నవంబర్ 27 28 తేదీల్లో ఆన్లైన్ పోస్టర్ పోటీల్లో విజేతగా ఎంపికైన రాచగున్నేరి ఎనిమిదో తరగతి విద్యార్థిని ఝాన్సీ రాచగున్నేరి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ లో చెప్పిన ప్రతి అంశాన్ని గ్రహించి పాఠశాల మండల స్థాయి జిల్లా స్థాయిలో నిర్వహించిన, పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని కావడం గమనార్హం అమ్మాయి తండ్రి రాచగున్నేరి లాంకో ఫ్యాక్టరీలో చిరు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. పోటీలో పాల్గొనేందుకు గైడ్ టీచరుగా సైన్స్ టీచర్ లింకన్ వ్యవహరించారు పాఠశాల లో ఉపాధ్యాయులు సుజాత రామ్మూర్తి ప్రధానోపాధ్యాయురాలు గిరిజ గ్రామస్తులు పలువురు విద్యార్థిని అభినందించారు.నేడు తిరుపతిలో జరిగిన అవార్డు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ మరియు ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయులు సమక్షంలో ప్రశంసా పత్రము మెడల్ అందుకున్నారు.ఈనెల 27వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

## బాడీ బిల్డింగ్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించిన జావిద్ భాషా సన్మాన కార్యక్రమం



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 09 :శ్రీకాళహస్తి జమీయతుల్ ఉలమా తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ ముఫ్తీ నయీమ్ సాహెబ్ ఆధ్వర్యంలో బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన షేక్. జావిద్ భాషా నీ?ఘనంగా సన్మానించడం జరిగింది.ముఫ్తీ నయీమ్ సాహెబ్ మాట్లాడుతూ జావిద్ భాషా ఇలాంటి మరెన్నో దేశ విదేశ పోటీలలో పాల్గొని కీర్తి ప్రఖ్యాతలు మన దేశానికి తీసుకురావాలని మనస్ఫూర్తిగా అల్లా దగ్గర ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ లాలు మరియు మీర్జా సాహెబ్, మౌలానా రైహాన్ సాహెబ్ , మౌలానా అంజద్ సాహెబ్, హాఫిజ్ అష్రఫ్ అలీ గారు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొనడం జరిగింది.

# 27 ఏళ్ల యువతి పై జరిగిన అత్యంత ఘోర సంఘటన

తిరుపతి/పెన్ పవర్/డిసెంబర్ 9:తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో 2025%-%2026 విద్యా సంవత్సరంలో బీఎడ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 27 ఏళ్ల యువతి పై జరిగిన అత్యంత ఘోర సంఘటనపై తిరుపతి పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారుబాధిత విద్యార్థిని 25-06-2025 తేదీన యూనివర్సిటీలో చేరి చదువుతున్నది. ఇదే యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మణ్ కుమార్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ, విద్యార్థినిని ప్రలోభపెట్టి, ఆమె ఇష్టానికి విరుద్ధంగా తన ఆఫీస్ గదిలో బలవంతంగా లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయిఘటన సమయంలో, అదే విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఉన్న డాక్టర్ ఏ. శేఖర్ రెడ్డి, సంఘటనకు సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు తీసినట్లు తెలిసింది. అనంతరం ఈ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో విడుదల చేస్తామని బెదిరిస్తూ బాధితురాలిని శారీరకంగా, మానసికంగా వేధించి బ్లాక్మెయిల్ చేసినట్లు తేలిందిఈ ఘటనపై నేషనల్ సంస్కృత యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారి ఫిర్యాదు మేరకు

### తిరుపతి పోలీసులు కఠిన చర్యలు .




తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో %జఠీ.చీశీ.183/2025, ఖ/ూ 75(1), 77, 79, 351(2) తీ/ష 3(5) దీచీూ% ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, గారి ఆదేశాల మేరకు తిరుపతి %ాణూూ% శ్రీ భక్తవత్సలం గారు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఇన్స్పెక్టర్ శ్రీ వి. మురళీమోహన్ రావు ఆధ్వర్యంలోని బృందం బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. ఘటనా స్థలం పరిశీలన, సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు బాధితురాలి వివరణ ఆధారంగా కేసులో అదనంగా సెక్షన్లు 63, 68 %దీచీూ% చేర్చబడింది.కేసు దర్యాప్తు చేసి ముద్దాయిలుగా ఉన్న డాక్టర్ లక్ష్మణ్ కుమార్ మరియు డాక్టర్ ఏ. శేఖర్ రెడ్డి లను 09-12-2025 సాయంత్రం 06:00 గంటలకు పోలీసులు అరెస్ట్ చేశారుమహిళల భద్రత, రక్షణ పట్ల తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఎటువంటి రాజీపడదని స్పష్టం చేస్తున్నాము. విద్యాసంస్థలు, కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులు, దాడులు, బెదిరింపులు, బ్లాక్మెయిలింగ్, డిజిటల్ హింస వంటి నేరాలపై పోలీసులు అత్యంత కఠిన చర్యలు తీసుకుంటారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు బాధితులు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరుతున్నాము. ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయితిరుపతి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ మహిళల భద్రతకు కట్టుబడి ఉంది, ప్రతి ఫిర్యాదును అత్యంత నిబద్ధతతో పరిశీలించి, అవసరమైన ప్రతిచర్యను తక్షణం తీసుకుంటామని ప్రజలకు తెలిపారు

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు..

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు డిసెంబర్, డిసెంబర్ 09 : లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు పిసి %డ% పి ఎన్ డి టి చట్టం కింద జిల్లా స్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ మరియు సలహాల పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వాసుపత్రులలఎక్కువ శాతం కాన్పులు జరగాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా ప్రోత్సహించినా చట్ట రీత్యా నేరమని అటువంటి సెంటర్లను సీజ్ చేయాలన్నారు. అలాగే సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డేకాయ్ ఆపరేషన్లు పటిష్టంగా అమలు పరిచి, జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 78 స్కానింగు సెంటర్లలో ఏప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలన్నారు.అలాగే రిజిస్టర్లు, రికార్డులు,ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, కంప్యూటర్ డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నా సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్ల పై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా గర్భిణీలకు సుఖప్రసవాల జరగాలన్నారు. శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరగకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లపై ఉన్నదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుఖప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే అబార్షన్స్ ప్రైవేట్ మరియు గవర్నమెంట్ నందు జరిగే వాటిని ఏఎన్ఎం, ఆశ వారిగా ప్రోగ్రాం అధికారులతో ప్రతి కేసును ప్రశ్నావళితో వెరిఫై చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేనిచో అట్టి వాటిని మూసి వేసేలాచర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ద్వారా తెలుపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందితో కలసి పిహెచ్ సి పరిధిలో జరిగే అబార్షన్ పై నిఘ ఉంచి నివేదిక సమర్పించాలని తెలిపారు. జిల్లాలో పిసి %డ%పి ఎన్ డిటి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పిసి%డ%పిఎన్.డిటి చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ప్రజలకు చట్టంలోని శిక్షలు, జరిమానాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డిటి సుధారాణి, డా.వెంకట ప్రసాద్,డా.హనుమంతరావు, డా.ప్రవీణ్, డా.అనిల్ కుమార్, డా.అనూష, డా.లత, డా.ఉషశ్రీ, ఇంద్రాణి, మహేష్ సిఐ, రామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శేషాద్రి, తదితరులు పాల్గొన్నా





# ప్రభుత్వ గృహనిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 9,:పలమనేరు పురపాలక సంఘము నందు ప్రభుత్వ గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని కురప్పల్లి నందు నిర్మాణంలో నున్న హౌసింగ్ లేఔట్ నందు కమీషనర్,హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం,హౌసింగ్ ఏఈ,ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డితో కలిసి హౌసింగ్ లబ్ధిదారులు, వార్డు అమెనిటి సెక్రెటరీలు,మెప్మా సిబ్బందితో కలిసి సమీక్షా సమావేశము నిర్వహించారు.ప్రతి ఇంటిని తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు.ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ..వార్డు సెక్రెటరీలు ప్రతి లబ్ధిదారునీతో మాట్లాడి సదరు ఇంటికి మేస్త్రీలను కేటాయిస్తూ మరింత వేగముగా గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర గృహ సామాగ్రి సకాలములో వారికి అందేటట్లు చేసి సాధ్యమైనంత వేగముగా గృహ నిర్మాణాలను పూర్తి చేయవలసినదిగా ఆదేశించినారు. మెప్మా సిబ్బందిని ఉద్దేశించి గృహలబ్ధి దారులకు అవసరమైన ఋణాలు సులభతరంగా డ్వాక్రా ఋణాలు అందించాలని కోరారు.మరియు అందరు అమెనిటీ సెక్రెటరీలు,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు బిల్లులను ఆన్లైన్ నందు నమోదు చేసి గృహ లబ్ధిదారులకు సకాలములో బిల్లులు చెల్లింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే డి.ఆర్.డి.ఏ. సౌజన్యంతో




అందించి నటువంటి ఈ-సైకిల్ ట్రయిల్ రన్ ను ప్రారంభించి,దాని ప్రాముఖ్యత వివరించారు.ప్రస్తుత పరిస్థితులలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతిఒక్కరూ ఈ-సైకిల్ ను ప్రోత్సహించాలని తద్వారా కాలుష్యాన్ని నివారిస్తూ తక్కువ ఖర్చుతో ఇందన పొదుపు చేస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలన్నారు. ఇందులో మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, ఈ.ఈ.సురేష్ బాబు,మెప్మా బాబా, వార్డు అమెనిటీ సెక్రెటరీలు,మెప్మా సి.ఓ.లు, ఆర్పీలు, పురపాలక సంఘ సిబ్బంది,హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎగువవీధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 09,

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఎగువవీధి శాఖ ఆధ్వర్యంలో తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్న బాబు ప్రారంభించారు. రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు,గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అగర్వాల్ కంటి వైద్య హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది ఖాతాదారులకు తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన చికిత్సపై సూచనలు ఇచ్చారు. పలు కంటి సమస్యలను గుర్తించి ఖాతాదారులకు తగిన జాగ్రత్తలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్.బాల నరసింహం మరియు సిబ్బంది కలిసి శిబిరాన్ని విజయవంతం గా నిర్వహించారు.

## 69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ 14 సంవత్సరాల బాలాబాలికల ఫెన్సింగ్ క్రీడా పోటీల



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 9. సెయింట్ మేరీస్ కాలేజీలో నిర్వహించినటువంటి 69వ రాష్ట్రస్థాయి ఎస్. జి .ఎఫ్. ఐ 14 సంవత్సరాల బాలబాలికల ఫెన్సింగ్ క్రీడా పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ బాల బాలికలు అందరు కూడా ఈ టోర్నమెంటులో బాగా ఆడి, మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారికి మంచి పేరు తీసుకుని రావాలని, ఈ ఫెన్సింగ్ టోర్నమెంట్ మన ఎంపీ గారైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అయినా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలియ జేశారు... ఫెన్సింగ్ ఒక పురాతన యుద్ధకళ నుంచి రూపు దాల్చిన ప్రతిష్టాత్మక ఒలంపిక్ క్రీడా అని, ఇది యువతలో క్రమశిక్షణ, వేగం, ఏకాగ్రతను పెంపొందిస్తుందని, తెలియజేశారు... బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఏ టోర్నమెంట్ జరిగినా అది భీమ తాటి రమణయ్య గారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలియజేశారు... ఈ కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, మన యువ ప్రతిభను ప్రోత్సహించడానికి నేను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఎం వి శేషయ్య, చింతా శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓ దిలీప్ కుమార్, రత్నం, నెల్లూరు జిల్లా స్కూలు గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం. దేవిక, భీమ తాటి రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎన్సిసి ఉపాధ్యాయులు, కోచ్ లు పాల్గొన్నారు....

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 09 :శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు, సోనియా గాంధీ గారి 79 వ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం మరియు రేణిగుంట మండలం,గురవరాజు పల్లి ఎస్టీ కాలనీ నందు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని పిల్లలు నడుమ ఘనంగా సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ప్రాణాలు అర్పించి, ప్రజల కోసమే జీవిస్తూ ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక కుటుంబం గాంధీల కుటుంబమని భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు



సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఏర్పేడు మండల నాయకులు గోపాలరావు, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.ల

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ.



కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 9:అధికారులు మరియు ఉద్యోగుల సమిష్టి క ృషి కారణంగా కావలి డిపో అభివృద్ధి పథంలో పయనిస్తోందనని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ డి ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ, కావలి డిపో గత మాసంలో ఈపికె ( కిలోమీటర్ కు సంపాదన) లో రీజియన్ లో ప్రధమ స్థానంలో ఉందని, జీరో బ్రేక్ డౌన్ ( బస్సు మధ్యలో ఆగిపోవడం లేకపోవడం ) జీరో కంప్లైంట్స్ ( ఫిర్యాదులు లేకపోవడం ) సాధించిందని అన్నారు. ఇది ట్రాఫిక్, మెకానికల్ సిబ్బంది సమిష్టి క ృషి ఫలితం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధిక బస్సు ఆదాయం సాధించిన కండక్టర్లు టి శివకుమార్, జి విజయ్ బాబు, యస్కె కాలేషా మరియు అత్యధిక ఇందన పొదుపు చేసిన డ్రైవర్లు సయ్యద్ షాజహాన్, కె చెంచయ్యలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) బి మల్లికార్జున, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం రామక ృష?, ఉద్యోగ సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రతిభకు పేదరికం అడ్డు కాదు రాష్ట్రస్థాయికి

## ఎంపికైన రాచగున్నేరి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ఝాన్సీ



శ్రీకాళహస్తి ,పెన్ పవర్, డిసెంబర్ 09 :జిల్లాస్థాయిలోని పాఠశాలల్లో సైన్స్ లో విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు కౌశల్ 20 25 నవంబర్ 27 28 తేదీల్లో ఆన్లైన్ పోస్టర్ పోటీల్లో విజేతగా ఎంపికైన రాచగున్నేరి ఎనిమిదో తరగతి విద్యార్థిని ఝాన్సీ రాచగున్నేరి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ లో చెప్పిన ప్రతి అంశాన్ని గ్రహించి పాఠశాల మండల స్థాయి జిల్లా స్థాయిలో నిర్వహించిన, పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని కావడం గమనార్హం అమ్మాయి తండ్రి రాచగున్నేరి లాంకో ఫ్యాక్టరీలో చిరు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. పోటీలో పాల్గొనేందుకు గైడ్ టీచరుగా సైన్స్ టీచర్ లింకన్ వ్యవహరించారు పాఠశాల లో ఉపాధ్యాయులు సుజాత రామ్మూర్తి ప్రధానోపాధ్యాయురాలు గిరిజ గ్రామస్తులు పలువురు విద్యార్థిని అభినందించారు. నేడు తిరుపతిలో జరిగిన అవార్డు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ మరియు ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయులు సమక్షంలో ప్రశంసా పత్రము మెడల్ అందుకున్నారు.ఈనెల 27వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య చాలాఅవసరం ఏఎస్పీ.రాజశేఖర్




పలమనేరు,పెన్ పవర్, డిసెంబరు 9,విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య చాలా అవసరమని చిత్తూరు జిల్లా ఎ.ఎస్పీ.రాజశేఖర్ అన్నారు.మంగళవారం గంగవరం మండలంలోని మదర్ థెరిసా మరియు మాధవి జూనియర్ కళాశాలల నందు స్పోర్ట్స్ మీట్ 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు విషయాలపై ప్రస్తావిస్తూ, విద్యార్థుల నడవడిక పట్ల కీలకమైన సూచనలు చేశారు. విద్యార్థులకు చదువులతో బాటు ఆటల పోటీలు కూడా చాలా అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన కవాతు అందరినీ ఆకట్టుకున్నది.కార్యక్రమంలో విద్యాసంస్థల కరెస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు,ఛైర్మెన్ డాక్టర్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డిగారు, మరియు అధ్యాపకబృందం పాల్గొమన్నారు

## ఐ.ఎం.ఏ ప్రతినిధులుకు ఘనంగా సన్మానించిన జె వి వి నాయకులు.



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 9:కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ బి. ప్రవీణ్ కుమార్, ప్రముఖ అనస్తీషియ డాక్టర్ వెంకటేష్ లు కావలి పట్టణ ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ఐ.ఎం.ఏ నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నికైనందున కావలి పట్టణ జె వి వి కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు

# కౌశల్ 25 జిల్లాస్థాయి విజేతలకు బహుమతి ప్రధానం

శ్రీకాళహస్తి,పెన్ పవర్ ,డిసెంబర్ 09 :మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం తిరుపతి నందు కౌశల్ 2025 జిల్లా స్థాయి విజేతలకు సర్టిఫికెట్లు మెమెంటోలు మరియు ప్రైజ్ మనీ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కెవిఎన్ మూర్తి మరియు ఏపీఎస్ఓ శ్రీ కేడీ సారథి సమక్షంలో వైభవంగా జరిగింది,ఈ సందరేగా డీఈఓ మాట్లాడుతూ డిసెంబర్ 27న తిరుపతిలోని సాంస్క ృతిక విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు వచ్చేటట్లు క ృషి చేయాలని, విద్యార్థులను అందుకు సహకరించాలని గైడ్



టీచర్లను కోరారు, ఈ సమావేశంలో జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ ధనుంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గెలుపొంది మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేటట్లు చేస్తానని అన్నారు.ఈ సమావేశం లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లో సంచలనం.. టాప్ సెర్చ్ అథ్లెట్‌గా భారత క్రికెటర్!

- పాకిస్థాన్‌లో మోస్ట్ సెర్చ్‌డ్ అథ్లెట్‌గా నిలిచిన అభిషేక్ శర్మ
- ఆసియా కప్‌లో పాక్ బౌలర్లపై విధ్వంసకర బ్యాటింగే కారణం
- ఈ జాబితాలో విరాట్ కోహ్లీకి చోటు దక్కకపోవడం గమనార్హం
- భారత్‌లోనూ టాప్-3 సెర్చ్ జాబితాలో నిలిచిన అభిషేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ 2025 సంవత్సరానికి గాను విడుదల చేసిన 'ఇయర్ ఇన్ సెర్చ్' జాబితాలో ఒక ఆసక్తికర విషయం వెల్లడైంది. పాకిస్థాన్‌లో అత్యధిక మంది వెతికిన క్రీడాకారుల జాబితాలో ఒక భారత యువ క్రికెటర్ అగ్రస్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పాకిస్థాన్‌లో ఎంతో ఆదరణ ఉన్న విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్లను కాదని, భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ పాక్‌లో టాప్ సెర్చ్ అథ్లెట్‌గా నిలవడం విశేషం.
ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై అభిషేక్ శర్మ ప్రదర్శించిన విధ్వంసకర బ్యాటింగే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. 15 రోజుల వ్యవధిలో భారత్, పాకిస్థాన్ మూడుసార్లు తలపడగా, అభిషేక్ తన అద్భుతమైన ఆటతీరుతో పాక్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా పాక్ స్టార్ బౌలర్ షాహీన్ అఫ్రిది బౌలింగ్‌లో పవర్‌ప్లేలో ఆయన చెలరేగి పరుగులు సాధించాడు. లీగ్ దశలో 13 బంతుల్లో 31 పరుగులు, సూపర్ ఫోర్ మ్యాచ్‌లో 39 బంతుల్లో 74 పరుగులతో అదరగొట్టాడు. ఫైనల్‌లో విఫలమైనా, అతని మునుపటి ప్రదర్శన పాక్‌లో అభిషేక్ పై సెర్చ్ పెరిగేలా చేసింది. గూగుల్ విడుదల చేసిన ఈ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత పాకిస్థాన్ క్రికెటర్లు హసన్ నవాజ్, ఇర్ఫాన్ ఖాన్ నియాజీ, సాహిబ్జాదా ఫర్హాన్ వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కేవలం పాకిస్థాన్‌లోనే కాకుండా భారత్‌లోనూ అభిషేక్ శర్మ టాప్-3లో నిలిచాడు. ఐపీఎల్ 2025లో సత్తా చాటిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాంశ్ ఆర్యల తర్వాత అభిషేక్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆసక్తికరంగా ఇరు దేశాల్లోనూ 'భారత్-పాకిస్థాన్' మ్యాచ్‌ల కంటే ఇతర సిరీస్‌ల గురించే ఎక్కువగా వెతికారు. భారత్‌లో 'ఇండియా వర్సెస్ ఇంగ్లండ్' మ్యాచ్ టాప్‌లో నిలవగా, పాకిస్థాన్‌లో 'పాకిస్థాన్ వర్సెస్ దక్షిణాఫ్రికా' మ్యాచ్ గురించి అత్యధికంగా సెర్చ్ చేశారు.

# ఐపీఎల్ 2026 మినీ వేలం.. టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, ఆటగాళ్ల కనీస ధర వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. డిసెంబర్ 16న అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరగనున్న వేలానికి రంగం సిద్ధమైంది. 350 మంది ఆటగాళ్ల జాబితాను మంగళవారం (డిసెంబర్ 9) బీసీసీఐ ప్రకటించింది. వేలానికి ముందు దాదాపు అన్ని జట్లు తమ ప్రధాన ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. దీంతో కొంతమంది స్టార్ ఆటగాళ్లు ఈ మినీ వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. కామెరాన్ గ్రీన్, వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, మహేష్ తీక్షణ వంటి స్టార్ ఆటగాళ్లు భారీ ధర పలకడం ఖాయంగా మారింది. స్టీవ్ స్మిత్, డికాక్ లాంటి వెటరన్ ప్లేయర్స్ పై ఆసక్తి నెలకొంది. ఐపీఎల్ 2026 వేలం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుందని బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) తెలిపింది. %ఖాూజు%లో సమయం ప్రకారం మధ్యాహ్నం 1:00 గంటలకు స్టార్ట్ కానుంది. మినీ వేలం కాబట్టి ఒకే రోజులో వేలం ముగియనుంది. మొదటి 70 మంది ఆటగాళ్లతో తొలి రౌండ్ వేలం ప్రారంభమవుతుంది. గత నెలలో జరిగిన మహిళల మినీ వేలం మధ్యాహ్నం 3:30 నిమిషాలకు జరిగింది. 6-7 గంటల వ్యవధిలో ముగిసింది. అయితే మెన్స్ మినీ ఆక్షన్ 10 గంటల్లో ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**లైవ్ స్ట్రీమింగ్, లైవ్ టెలికాస్టింగ్ వివరాలు:**
లైవ్ టెలికాస్ట్: స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ ఈ ఈవెంట్ ను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది
లైవ్ స్ట్రీమింగ్: జియో హాట్ స్టార్ యాప్, వెబ్‌సైట్ లో లైవ్ చూడొచ్చు

మొత్తం 350 మంది ఆటగాళ్లు డిసెంబర్ 16న జరగబోయే మినీ వేలానికి అందుబాటులో ఉంటారు. 350 మంది ఆటగాళ్లలో 240 మంది ఇండియన్ ప్లేయర్స్ కాగా.. మిగిలిన 110 మంది విదేశీ ఆటగాళు ఉన్నారు. ఈ జాబితాలో 112 మంది క్యాప్డ్ ప్లేయర్లు ఉంటే.. 238 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలానికి సిద్ధంగా ఉన్నారు. 238 మందిలో 224 మంది ఇండియన్స్ కాగా.. కేవలం 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళు ఉన్నారు. ఈ మెగా ఆక్షన్ లో మొత్తం 77 స్లాట్‌లు అందుబాటులో ఉంటాయి. వాటిలో 31 విదేశీ ఆటగాళ్లకు ఉన్నాయి. మొత్తం 10 జట్ల వద్ద రూ. 237.55 కోట్లు ఉన్నాయి.

**బేస్ ధర ఆటగాళ్ల వివరాలు:**
రూ.2కోట్లు - 40
రూ.1.50 కోట్లు - 9
రూ.1.25కోట్లు - 4
రూ.1 కోటి - 17
రూ.75 లక్షలు - 42
రూ.50 లక్షలు - 4
రూ.40 లక్షలు - 7
రూ. 30 లక్షలు -227,మొత్తం: 350

# ఓపెనర్ కాదు.. మిడిల్‌లోనూ శాంసన్‌కు నో ఛాన్స్.. తొలి టీ20లో వికెట్ కీపర్‌గా జితేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, సౌతాఫ్రికా జట్లు తొలి టీ20 ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 మంగళవారం (డిసెంబర్ 9) జరగనుంది. కటక్ వేదికగా బారబత్ స్టేడియంలో తొలి టీ20 మ్యాచ్ కు ఆతిధ్యమివ్వనుంది. తొలి టీ20 టీమిండియా వికెట్ కీపర్ సంజు శాంసన్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు తుది జట్టులో ఛాన్స్ దక్కనుంది. శాంసన్ తో పోల్చుకుంటే జితేష్ మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేయగలడని భారత యాజమాన్యం భావిస్తున్నట్టు సమాచారం. దీంతో తొలి టీ20లో శాంసన్ కు నిరాశ తప్పకపోవచ్చు. తొలి టీ20కి ముందు శాంసన్ ఓపెనర్ కాదని సూర్య చెప్పిన సంగతి తెలిసిందే. గిల్, అభిషేక్ భారత ఇన్నింగ్స్ ను ఆరంభిస్తారని సూర్య కన్ఫర్మ్ చేశాడు. సూర్య మాటలతో శాంసన్ మిడిల్ ఆర్డర్ లో ఆడతారని భావించారంతా. అయితే మిడిల్ ఆర్డర్ లో జితేష్ ను భారత యాజమాన్యం నమ్మకముంచినట్టు వార్తలు వస్తున్నాయి. చివరిసారిగా ఇండియా ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడినప్పుడు శాంసన్ రెండో టీ20లో నాలుగు బంతుల్లో రెండే పరుగులు చేసి విఫలమయ్యాడు. టాపార్డర్ లో అవకాశం ఇచ్చినా వచ్చిన ఛాన్స్ ను వృధా చేశాడు. మరోవైపు జితేష్.. శాంసన్ స్థానంలో జట్టులోకి వచ్చి 13 బంతుల్లోనే 22 పరుగులు చేసి చక్కటి క్యామియో ఆడాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ నెల రోజుల తర్వాత మళ్లీ జట్టులోకి వచ్చాడు. గత ఐపీఎల్ నుంచి నాన్ స్టాప్‌గా క్రికెట్ ఆడుతుండటంతో అతని వర్క్‌లోడ్‌ను కూడా నిశితంగా గమనించనున్నారు. అయితే వరల్డ్ కప్‌కు ముందు గిల్‌కు ఇది మంచి ప్రిపరేషన్ టోర్నీగా మారనుంది. గత 33 మ్యాచ్‌ల్లో 837 రన్స్?చేసిన అతను ఈ సిరీస్‌లో ఫామ్‌లోకి వస్తే వరల్డ్ కప్‌లో ఇండియాకు తిరుగుండదు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయనున్నాడు. ఆసీస్ టూర్‌లో దుమ్మురేపిన అభిషేక్ కూడా మంచి ఫామ్‌లో ఉండటం కలిసొచ్చే అంశం. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ 304 రన్స్ చేశాడు. ఆసియా కప్‌లో కాలిపిక్క గాయానికి గురైన హార్దిక్ పాండ్యా కూడా ముస్తాక్ అలీలో సత్తా చాటాడు. పాండ్యా రాకతో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సమతుల్యత వచ్చింది. అయితే కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్‌పైనే కొద్దిగా సందిగ్ధత నెలకొంది. టీ20 కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న తర్వాత 15 ఇన్నింగ్స్‌ల్లో 184 రన్స్ మాత్రమే చేశాడు. గత 20 మ్యాచ్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. వికెట్ కీపర్‌గా శాంసన్, జితేశ్ మధ్య పోటీ నెలకొంది. బౌలింగ్‌లో ఇండియాకు పెద్దగా ఇబ్బందుల్లేవు.



సారీ గ్లామ్ నుండి మ్యూజిక్ వీడియోల వరకు ఈషా గుప్తా ఆకర్షణీయమైన శైలి

# సౌత్ లో సరే? నార్త్ సంగతేంటి?



సూర్య కోలీవుడ్ సహా టాలీవుడ్ లో ఓ పెద్ద స్టార్. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరైన నటుడు. కోలీవుడ్ తరహాలోనే టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతగానో అభిమానిస్తారు. ఓ తెలుగు స్టార్ లాగే సూర్యని భావిస్తున్నారు. సూర్య సోదరుడు కార్తీని కూడా అంతే అభిమానిస్తుంటారు. తెలుగ అభిమానులకు భాష, ప్రాంతంతో సంబంధం లేదు. నచ్చాడంటే గుండెల్లో పెట్టుకుంటారు. అదే తెలుగు ప్రేకు లను మిగతా భాషల అభిమానుల నుంచి వేరు చేస్తుంది. అందుకే తెలుగు లో సక్సెస్ అయిన ప్రతీ నటుడు ఇక్కడ అభిమానులంటే? ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తాజాగా సూర్య మాలీవుడ్ లో కూడా ఎంటర్ అయిన సంగతి తెలిసిందే.

**తొలి ప్రయత్నం వైఫల్యంతో:**
జీతూ మాధవన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. తెలుగులో కూడా వెంకీ అట్లూరి సినిమాతో లాంచ్ అవుతున్నాడు. రెండు భాషల్లోనూ ఒకేసారి లాంచ్ అవ్వడం విశేషమే. ఇదంతా పక్కన బెడితే? సూర్య బాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు ఉంటుంది? అన్నది ఆసక్తికరం. ఇప్పటి వరకూ సూర్య హిందీ సినిమా ఆలోచన చేయలేదు. ధనుష్ లాంటి స్టార్ కోలీవుడ్ తో పాటు బాలీవుడ్ ని దున్నేస్తున్నా? సూర్య మాత్రం ఇంకా సైలెంట్ గానే ఉన్నాడు. సౌత్ నుంచి చాలా మంది నటులు పాన్ ఇండియా మార్కెట్ టార్గెట్ దిశగా అడుగులు వేస్తున్నా? సూర్య మొదటి ప్రయత్నం %-%కంగువ%-% ఫెయిలవ్వడంతో కామ్ అయ్యాడు.

**ఈ మౌనం ఇంకెంత కాలం:**
కానీ ఈ మౌనం ఎంత కాలం. హీరోల మార్కెట్ పరిధి అంతకంతకు విస్తరిస్తోన్న సమయమిది. చరణ్, బన్నీ, ఎన్టీఆర్, ప్రభాస్ లాంటి స్టార్లు ఇప్పటికే ఇండియాని దున్నేస్తున్నారు. విదేశాల్లోనూ సత్తా చాటుతున్నారు. కానీ సూర్య లాంటి ప్రతిభావంతుడు ఇంకా కోలీవుడ్ కే పరిమితమై పని చేయడం అభిమానుల్ని కలవర పెడుతుంది. మరి అభిమానుల కోరిక మేరకు సూర్య ఆ దిశగా ఆలోచన చేస్తాడా? అన్నది చూడాలి. ఇప్పటికే సూర్య కుటుంబంతో ముంబైకి షిఫ్ట్ అయిన సంగతి తెలిసిందే. చెన్నై ను వీడి మూడేళ్లు అవుతుంది. సూర్య సతీమణి జ్యోతిక కూడా బాలీవుడ్ లో సినిమాలు చేస్తున్నారు. సౌత్ పరిశ్రమ కంటే హిందీ పరిశ్రమలోనే మంచి గుర్తింపు దక్కుతుందని భావిస్తున్నారు. మరి భార్య వైపు నుంచి ఇంత పాజిటివిటీని చూసి సూర్య ఎందుకు హిందీ మార్కెట్ పై దృష్టి పెట్టలేదు అన్నది ఆలోచించాల్సిన విషయమే. ఇప్పటికే సూర్య నటించిన కొన్ని సినిమాలు బాలీవుడ్ లో రీమేక్ అయిన సంగతి తెలిసిందే.



జియా శంకర్ డ్రెస్‌లు స్టైలిష్ లక్ష్యాన్ని నిర్దేశించాయి

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com